# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 28 | మార్చి | 2025 | పేజీలు: 3


## మహిళా సంఘాలకు తీపి కబురు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

వడ్డీ లేని రుణాలు విడుదల ..

హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు



3



# అదిలాబాద్ జిల్లాలో ఎస్సీ ఎస్టీల కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం

ఎస్సీ ఎస్టీల కేసులు, ల్యాండ్ సర్వీస్ కేసులు ఏప్రిల్ మాసం చివరి లోగా పరిష్కరించాలి

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ పని తీరు భేష్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 27, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లాలో ఎస్సీ ఎస్టీ ఇలా కేసులు పరిష్కారంలో తీ వ్ర జాప్యం జరుగుతుందని, ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ ల కేసులు ఏప్రిల్ మాసాంతం లోగా పూర్తి గా పరిష్కరించాలని తెలంగా ణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య ఆదే శించారు. తెలంగాణ రాష్ట్ర షె డ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ చైర్మెన్ గురు వారం బక్కి వెంకటయ్య ఆది లాబాద్ కలెక్టరేట్ కు చేరు కు న్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా, ఏఎస్ పి కాజల్, అదన పు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ , డీఎస్పీ జీ వన్ రెడ్డి, డిఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ లు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరిం చారు. కమీషన్ చైర్మెన్ తో పా టు సభ్యులు రేణికుంట్ల ప్రవీ ణ్, కుస్రం నీలదేవి, కొంకటి లక్ష్మి నారాయణ, రాంబాబు నాయక్, జిల్లా శంకర్ లు పా ల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర షె డ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, సభ్యులు , ల్యాం డ్ సర్వీస్ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక నిది అట్రాసిటీ, ఆర్ ఓ ఆర్ పై కలెక్టరేట్ సమావేశ మందిరం లో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జి ల్లాలో మునుపెన్నడూ లేనివి ధంగా వినూత్నమైన రీతిలో అ భివృద్ధి పథంలో జిల్లాను ముందుకు ..మిగతా 2లో

## సిఎం, సీతక్క కాళ్ళు మొక్కైనా కొమరం భీమ్ కాలనీ

# ఆదివాసుల సమస్యను పరిష్కరిస్తా



### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 27, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల పరిసర ప్రాంతంలో ఉన్న కొమరం భీమ్ కాలనీకి చెందిన గిరిజనులు పడుతున్న బాధలు తనను ఎంతో బాధ కలిగిస్తున్నాయని, త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి వారి కాళ్లు మొక్కైనా కొమరం భీమ్ కాల నీ ఆదివాసి గిరిజనుల సమ స్యలు పరిష్కరిస్తానని ..మిగతా 2లో



## అదిలాబాద్‌లో విమానాశ్రయం త్వరితగతిన మంజూరు చేయండి

పార్లమెంట్‌లో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

2

# అదిలాబాద్ జిల్లాలో ఎస్సీ ఎస్టీల కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం






మొదటి పేజీ తరువాయి...

తీసుకువెళుతున్న జిల్లా కలెక్టర్ పనితీరును ఆయన అభినందించారు. ఇటువంటి కలెక్టర్ దొరకడం జిల్లా వాసుల కు అదృష్టమని పేర్కొన్నారు.ల్యాండ్ సర్వేస్, అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావే శంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించి, ఆ యా శాఖలలో ఎస్సీ ఎస్టీ కేసు ల వివరాలు, శాఖలలో ఖాళీల వివరాలు, తదితర అధికారు లను అడిగి తెలుసుకున్నారు.గుడిహత్నూర్ మండలం లో ఓ మహిళపై జరిగిన అత్యాచార ఘటన చాలా భాదాకరమని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఇచ్చోడ మండల కేం ద్రంలోని ఆశ్రమ పాఠశాలలో ఇటీవల బాలిక మృతిపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆ బాలిక కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు అమలు పరు స్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను శాఖల వారిగా కమి షన్ చైర్మన్ కు పీపీటీ ద్వారా వి వరించారు. ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులు ఇతర కేసులు సత్వరమే పరిష్కారం కావడం లేదని, తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన వా పో యారు. బాధితులకు ఆర్థిక సహాయం కూడా సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి ఆదిలాబాద్ జిల్లాలో దళిత గిరిజనులపై జరుగు తు న్న అరాచకాలను అరికట్టి వా రికి న్యాయం చేసే విధంగా చ ర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశ అనం తరం ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబా బు నాయక్, జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీనారాయణ , తదితరులను కలెక్టర్ రాజర్షి షా ఘనంగా సత్కరించారు .అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎసి, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య కలెక్టర్ కాన్ఫ రెన్స్ హాల్ లో ఆదిలాబాద్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాం కు లిమిటెడ్, ఆదిలాబాద్ ఆర్ ఓ ఆర్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మ న్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు ఆర్ ఓ ఆర్ సమస్య ల గురించి దిశానిర్దేశం చేశారు. పలు సమస్యల అర్జీలను స్వీక రించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వినోద్ కుమార్,జిల్లా అధికారులు, తదితరులు పా ల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ ల దేవి, జిల్లా సహకార అధి కారి బి. మోహన్ , జిల్లా ఏడిసిసి బ్యాంకు ఆదిలాబాద్ ముఖ్య కార్యనిర్వాహణ అధి కారి శ్రీధర్ రెడ్డి , బ్యాంకు డైరెక్ట ర్లు, బ్యాంకు జిఎం, డిజిఎం, ఎంజిఎం లు, వివిధ సహకార సంఘాల ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.



## సిఎం, సీతక్క కాళ్ళు మొక్కైనా కొమరం భీమ్ కాలనీ ఆదివాసుల సమస్యను పరిష్కరిస్తా

మొదటి పేజీ తరువాయి...

తెలం గాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బిక్కి వెంకటయ్యా స్ప ష్టం చేశారు. అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా గురువా రం సభ్యులతో కలిసి కోమురం భీమ్ కాలనీ ని రాష్ట్ర ఎస్సీ ఎ స్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంక టయ్య సందర్శించారు. కొమ రం భీమ్ కాలనీ వాసుల ఇక్క ట్లను చూసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెం కట య్యా బావో ద్వేగానికి గుర య్యారు. గత పది సంవత్సరా లు గా ఇళ్ళ స్థలాలు కోసం పో రాటం చేస్తున్న కొముంరంభీమ్ కాలనీ ని గురువారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మ న్ బక్కి వెంకటయ్య సందర్శిం చి వారి గోడును విన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మా ట్లడుతూ పక్కనే వున్న కొటీశ్వ రులకు ఒక న్యాయం పేదలైన అదివాసులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి, జిల్లా మంత్రి సీతక్క ల దృ ష్ఠికి తీసు కవెళ్ళి పరిష్కరి స్తామన్నారు. కొర్డు కేసును సా కుగా చూపి పట్టాలు ఇవ్వక పొవడం తగదన్నారు. చీకటి బతుకులకు వెలుగులు చూపి న మాహనీయుడు బాబాసాహె బ్ అంబేద్కర్ అని కొనియాడా రు. అదివాసులకు అండగా ఉంటామన్నారు. తాము అడ వి బిడ్డలం సార్ మేము భయా నక పరిస్థితులలో జివిస్తున్నా మని ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షు డు గోడం గణేష్ అన్నారు. త మకు ఏమాత్రం నీటి సౌకర్యం లేకపోవడం వల్ల పైసా పైసా పోగు చేసి కాలనీలో ఆరు బొర్ల ను వెసుకున్నామని, తమకు కరెంటు లేదని, చీకటిలో ఉ న్నామని, కరెంటు సౌకర్యం క ల్పించాలని, మంచీనీరు సరఫ రా చేయాలని, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యు లు కుస్రం నీలాదేవి, ప్రవీణ్, జిల్లా శంకర్, లక్ష్మినారాయణ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, అర్డిఓ వినొద్ కుమా ర్, ఎస్సీ కార్పొరేషన్ డిడి సునీ త, గిరిజన సంక్షేమ శాఖ అధి కారులు, డిబిఎఫ్ రాష్ట్ర కార్య దర్శి పులి కల్పన, చుంచు రా జేందర్, బ్యాగరి వేణు, మహి ళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అదిలాబాద్‌లో విమానాశ్రయం త్వరితగతిన మంజూరు చేయండి

**పార్లమెంట్‌లో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 27, (ప్రజా జ్యోతి)** ఎంతో కాలంగా పూరిస్తున్న ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని త్వరితగతిన మంజూరు చే యాలని ఆదిలాబాద్ పార్లమెం టు సభ్యులు గోడం నగేష్ కోరా రు.ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ గురువా రం లోక్ సభలో ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల కోరిక ఆ యిన విమానాశ్రయం మంజూ రు గురించి ప్రస్తావించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడు తూ కేంద్ర విమానయానమంత్రి ఈ మధ్య మాట్లాడుతూ ఆది లాబాద్ విమానాశ్రయం వ్యూ హా త్మకమైన ప్రాంత మని, తె లంగాణ జిల్లాలతో పాటు మ హా రాష్ట్ర, చత్తీస్ గడ్ రాష్ట్రాల కు కూడా ఎంతో ఉపయోగ ప డుతుంది అని తెలిపారని అ న్నారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియావారు కూడ ఫ్రీ ఫీసిబిలిటి స్టడీ రిపోర్ట్ ను రా ష్ట్ర ప్రభుత్వాన్ని కోరారని పే ర్కొన్నారు. ఆ రిపోర్ట్ ను త్వర గా తెప్పించి విమానాశ్రయం మంజూరు చేయాలని కోరారు.

## ఆంగ్ల భాష నైపుణ్యం కొరకు శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంసలు



**నార్నూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి)** విద్యార్థులలో ఆంగ్లభాష ప్రావీణ్యం కొరకు ఉట్నూరు ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా ప్రత్యేక శ్రద్ధతో గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు యంగ్ ఓరియేటర్ క్లబ్ ద్వారా ప్రత్యేక బోధనలతో విద్యార్థులలో మంచి మార్పు వస్తున్నా యని ఈ సందర్భంగా యంగ్ ఓరియేటర్ క్లబ్ ద్వారా విద్యార్థులలో ఆంగ్లభాష పట్టు కొరకు శ్రమిస్తున్న ఉపాధ్యాయుల కృషిని గుర్తించి వారికి అప్రిసియేషన్ ప్రశాంస పత్రములు అందించి వారిలో ఆత్మవిశ్వాసం నింపిన ఐటిడిఎ పిఓ కి, యంగ్ ఒరియేటర్ క్లబ్ సభ్యులైన రోమిలా కి , నిక్షిత్ కి, ఏసియంఓ జగన్ కి, పేరుపేరునా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల తాడిహతనూర్ ఆంగ్ల ఉపాధ్యాయులు బంకట్ లాల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అప్రిసియేషన్ ప్రశాంస పత్రము పొందిన కవన కోకిల జాదవ్ బంకట్ లాల్ కి ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల తాడిహాతనూర్ సిబ్బంది కలిసి గురువారం వారిని శాలువతో ఘనంగా సన్మానించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ బలిరామ్ మాట్లాడుతూ ఆంగ్ల భాష నైపుణ్యం కొరకు శ్రమిస్తున్న ఉపాధ్యాయుల కృషిని మర్చిపోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.బలరాం, ఆర్.శ్రీనివాస్,కే. తానాజీ, పి.విజయ్ కుమార్, ఆర్. రవీందర్,కే.సతీష్,జె. పరశురామ్,జె. దీప్ సింగ్,జె. రాజేశ్ బాబు,జె.సంజయ్, వసంత్, ఐసిటి మిలింద్, మరియు విద్యార్థులు ఉన్నారు




## వాంకిడి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర

**కరపత్రములు విడుదల చేసిన మాజీ ఎంఎల్ఏ ఆత్రం సక్కు**

**వాంకిడి, మార్చ్ 27( ప్రజా జ్యోతి):** కుంరం భీమ్ జిల్లా అధ్యక్షులు శ్రీ కొక్కిరాల విశ్వప్రసాద్ రావు గారి ఆదేశాల మెరకు ఆసిఫాబాద్ నియోజకవర్గం లోని వాంకిడి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం యందు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర కొరకు వాంకిడి మండల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, కార్య కర్తలను నాయకులను, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమ విధానము వివరించి కరపత్రాలు విడుదల చేసి, దశ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యకరములో మండల ప్రెసిడెంట్ గురునులే నారాయణ, ఆసిఫాబాద్ మండల ప్రెసిడెంట్ మసాదే చరణ్, వాంకిడి మండల ఉప అధ్యక్షులు పోర్ల శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు, గణేష్, టౌన్ ప్రెసిడెంట్, అనిల్, మాజీ ఎంపీటీసీ మారుతీ,వాంకిడి మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, దీపక్ ముండే దుర్గం జీవన్, గురునులే ఆనందరావు, బొట్టుపల్లి జైరాం, మందోకర్ దాదాజీ, మోర్లే తిరుపతి, పాత్రు, రమేష్. సదశివ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# మోహా లడ్డు తయారు చేయండి

## గిరిజన మహిళలకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తాం
## పీడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్




**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 27, (ప్రజా జ్యోతి)** గిరిజన మహిళలు మోహా ల డ్డు తయారు చేసినట్లయితే వారికి మార్కెట్ సౌకర్యం క ల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని డిఆర్డిఓ పిడి రాథో డ్ రవీందర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా మారుమూ ల మండల మైన నార్నూరు మండలంలోని ఖైరత్వాడ గ్రా మంలోని గిరిజన మహిళా సం ఘాల సభ్యులు మొహాలడ్డు యూనిట్ పెట్టుకొని మొహా లో డ్డును తయారు చేస్తున్న విధా నాన్ని గురువారం పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్, జిల్లా పరిష త్ డిప్యూటీ సి ఓ రాథోడ్ రాజే శ్వర్, నీతి ఆయోగ్ అధికారి రాహుల్, ఖైరత్ వాడ గ్రామం లో పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మోహా లడ్డు తయారీ తో నా ర్నూర్ మండలంలోని మారు మూల గ్రామాలలో నివసిస్తున్న గిరిజన మహిళా సంఘాలకు మంచి ఉపాధి పొందవచ్చని మోహా లడ్డు అనేది ఒక సహజ వనరుగా లభిస్తుందని, అడవి లో సహజ సిద్ధంగా చెట్టుకు కా సిన ఇప్ప పువ్వును తీసుకు వచ్చి ఎండబెట్టి ఆ తర్వాత ఈ మొహాలు లడ్డు తయారీలో బెల్లము లవంగాలు ఇలాయిచీ లాంగ్ కాజు కిస్మిస్ సుగంధ ద్రవ్యాలు తో మొహా లడ్డు తయారు చేస్తున్న పద్ధతిని చూసి గిరిజన మహిళలకు వారు అభినందించారు. రాబోయే రోజులలో ఈ మోహా లడ్డులకు భారీగా డిమాండ్ పెరుగుతుందని. ఆ డిమాండ్ ని దృష్టిలో పెట్టుకొని నార్నూర్ మండలానికి మోహా లడ్డు తయారు చేసే మండలం గా పేరు తీసుకురావాలని గిరిజన మహిళలను కోరారు. మహా లడ్డు తయారీ యూనిట్ ని పరిశీలించిన వారిలో డి ఆర్ డి ఎ ఫైనాన్స్ డిపిఎం బానోతు నరేందర్ ఫామ్ ఏపిఎం రా పెల్లి స్వామి నార్నూర్ ఏపీఎం మైసా రమేష్ మోహా లడ్డు తయారు చేస్తున్న. మహిళలు సిసి కామ్లె సంతోష్ తదితరు లు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య అదిలాబాద్ జిల్లా అధ్యక్షులుగా
# చిన్నతవార్ రాజేశ్వర్ ప్రమాణ స్వీకారం



**నార్నూర్ మార్చ్ 27(ప్రజా జ్యోతి)** ఆర్య వైశ్య సంఘము అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడుగా తాడిహత్నూర్ గ్రామానికి చెందిన చింతవార్ రాజేశ్వరి నీ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ప్రమాణ స్వీకారం చేయించారు. గురువారం రాజులగూడా గ్రామంలో పంక్షన్ హాల్ జరిగిన ఇట్టి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో ఆర్య వైశ్యులు హాజరు అయినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృధి కోసం తనవంతు బి కృషి చేస్తాను అని అన్నారు. కార్యక్రమం కోటగిరి విశాల్ రాజకీయ ప్రజా ప్రతినిధిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అగ్ని వీరులకు అభినందనలు

**సైన్యంలో సేవలు అందించే అవకాశం అభినందనీయం**
**మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**
**సదా మాతృభూమి సేవలో తరించాలి**
**అహొరాత్రులు అహర్నిశలు దేశ ప్రజల భద్రతకు రక్షణకై అగ్ని వీరు లు**
**యువత ఒక లక్ష్యంతో ముందుకు సాగాలి**
**ఉత్తమ పౌరులుగా ఉన్నత సమాజ నిర్మాణానికి పాటుపడాలి**
**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**
**యువత మీ లక్ష్యం గురితప్పని తూటాలా ఉండాలి**
**సైన్యం సెలెక్ట్ శభాష్**
**బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు**

**బోథ్, మార్చి 27 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన ఎం శివాజీ, కె ప్రసంజయలు అగ్ని వీర్ కు ఎంపిక య్యారు. దీంతో బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు ఎస్సై ఎల్ ప్రవీణ్ స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో గురువారం సెలెక్ట్ అయిన అభ్యర్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైన్యంలో సేవలందించే అవకాశం రావడం అభినందనీయమని పేర్కొన్నారు. సదా మాతృభూమి సేవలో తరిస్తూ మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే అహొరాత్రులు అహర్నిశలు దేశ ప్రజల భద్రత కోసమే పనిచేయడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యంగా యువత ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి ఎల్లప్పుడూ పాటుపడాలని చెప్పారు. దేశ సమాజ సేవకు యువత ముందంజలో ఉండాలని, సమాజంలో పేరు ప్రఖ్యాతులతో పాటు మంచి గౌరవం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు తీపి కబురు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 27, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా స్వయం స హాయక సంఘాలకు రాష్ట్ర ప్ర భుత్వం తీపి కబురు చెప్పింది. తెలుగు సంవత్సరం ఉగాది కా నుకగా వడ్డీ లేని రుణాలు ఇటీ వలే విడుదల చేసింది. ఆదిలా బాద్ జిల్లాలోని 17 మండలా ల్లో 5857 స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి విఎల్ఆర్ రూ.132.79 లక్షలు, బ్యాంక్ లింకేజ్ వడ్డీ లేని రుణాలు రూ 697.01 లక్షలు విడుదల చే సింది. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు విడుదల చేసి స్వయం సహాయక సం ఘాల సభ్యులలో ప్రభుత్వం మరింత ఉత్సాహం నింపింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణ యం పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభు త్వంకు, రాష్ట్ర పంచాయ తీరా జ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షే మ శాఖ మంత్రి సీతక్క,సేర్ప్ సీఈవో దివ్యా దేవ రాజన్, జి ల్లా అధికారులు, మండలధికా రులు, బ్యాంక్ అధికారుల కు మహిళా సంఘాల సభ్యులు దన్యవాదాలు తెలిపారు. ఆది లాబాద్ జిల్లాలోని 17 మండ లాల మహిళా సమాఖ్య పరిధి లోని 5857 స్వయం సహాయ క సంఘాలకు స్త్రీనిధి వడ్డీలేని రుణాలు రూ 132.79 లక్షలు, కాగా బ్యాంక్ లింకేజీవడ్డీలేని రుణాలు రూ 564.22 లక్షలు, మొత్తం పావలా వడ్డీ రుణాలు రూ 697.01 లక్షలు విడుదల చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం మహిళా సంఘాల కు కట్టుబడి వడ్డీ లేని రుణాల ను విడుదల చేయడం పట్ల మ హిళలు వర్షం వ్యక్తం చేస్తున్నా రు.




**రాష్ట్ర ప్రభుత్వం కు కృతజ్ఞత లు**

ఎన్నో ఆర్థిక ఇబ్బందులను అ ధిగమించి మహిళా సంఘాల ను పటిష్ట పరిచేందుకు వడ్డీ లేని రుణాలను విడుదల చే యడం పట్ల మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి తోడిశెట్టి ప్రేమ ల కృతజ్ఞతలు తెలిపారు. వడ్డీ లేని రుణాలను మహిళా సం ఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. సకాలం లో వడ్డీ లేని రుణాలను విడు దల చేసి తమకు అండగా నిలి చిన ప్రభుత్వానికి తాము అం డగా ఉంటామని రుణపడి ఉం టామని పేర్కొన్నారు.